




GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 123 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 20 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్








# జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):

తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయ మూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు.

మిగతా 2 లో

# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

## గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం

నాగార్జునసాగర్,జూలై19(సమయజ్యోతి):

తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థ్యం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది.



# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి

హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):

ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

- 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి

హనుమకొండ,జూలై19(సమయజ్యోతి):




# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు
- నైరుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్,జూలై19 (సమయజ్యోతి):

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.



# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇకనుంచి స్టేట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్

02



# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్ లోని శామీర్‌పేటలో హుజూ రాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూ రాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతి పక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజూరాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

## రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## సిఎం రేవంత్ తదితరుల హాజరు







**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయ మూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితు లయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# ప్రాదేశిక పాఠశాలలో హాజరు రికార్డులలో గందరగోళం

## - పీఎం శ్రీ నిధుల వినియోగంపై సందేహాలు

## ప్రశాంతంగా విచారణ చేయాలని టిటియు

## (తెలంగాణ టీచర్స్ యూనియన్) డిమాండ్

**ఆదిలాబాద్:సమయజ్యోతి** జిల్లాలోని ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిపాలనా వ్యవహారాల్లో గందరగోళం నెలకొన్నట్టు సమాచారం. హాజరు నమోదులో తేడాలు, పీఎం శ్రీ నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతుండటంతో, టిటియు (తెలంగాణ టీచర్స్ యూనియన్) జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖాధికారులకు నివేదన సమర్పించింది. టిటియు తెలిపిన ప్రకారం, పాఠశాలలో హాజరు రిజిస్టర్లను తారుమారు చేసినట్లు అనుమానాలు ఉన్నాయని, ముఖ్యంగా నాన్-టీచింగ్ సిబ్బందికి సంబంధించిన వివరాల్లో స్పష్టత లేకుండా మార్పులు జరిగినట్లు గుర్తించారని పేర్కొన్నారు. జూనియర్ అసిస్టెంట్ మరియు అటెండర్ల హాజరును గత తేదీలకు తిరిగి నమోదు చేసి, వారి సంతకాలను ఫోర్జ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఏప్రిల్ నెలలో ఒక కొత్త ఉపాధ్యాయుడు పాఠశాలలో చేరిన తర్వాత, హాజరు రిజిస్టర్లో స్థలం లేకపోవడంతో, ఇప్పటికే ఉన్న సిబ్బంది పేర్లను అదే కాలంలో నమోదు చేసినట్లు సమాచారం. ఇది రికార్డుల గణనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇకపోతే, పాఠశాలలో పీఎం శ్రీ నిధుల వినియోగం విషయంలో కూడా అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. 2023%-%24 విద్యాసంవత్సరంలో విద్యార్థుల విహారయాత్రకు దాదాపు 200 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని తెలియజేయగా, 1,000 మందికి పైగా విద్యార్థులు ప్రయాణించినట్లు బిల్లులు రూపొందించారని టిటియు పేర్కొంది. అంతేకాకుండా, కొన్ని రిసిప్టులు పాత తేదీలతో నమోదు చేయబడినట్లు కూడా గుర్తించారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు కమిటీ ఆమోదం లేకుండానే నిధులు వినియోగించినట్లు తెలిపారు. టిటియు (తెలంగాణ టీచర్స్ యూనియన్) జిల్లా అధ్యక్షులు సోగల సుదర్శన్ మాట్లాడుతూ, "ఇక్కడ వ్యక్తులను లక్ష్యంగా చేయడం కాదు, శాసనబద్ధతకు అనుగుణంగా వ్యవహరించాలన్నదే మా అభిలాష. ప్రభుత్వ నిధుల సక్రమ వినియోగం, పరిపాలనా పారదర్శకత చాలా ముఖ్యమైనవని" అన్నారు. ప్రస్తుతం ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోయినా, విద్యాశాఖ అధికారులు త్వరలోనే దీనిపై సమీక్ష జరిపే అవకాశముంది. దీనివల్ల పాఠశాల పరిపాలన వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని టిటియు ఆశిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు. గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి.


## దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

**నం Y/C. E-AUCTION/HYB/2025-26. తేదీ 17.07.2025**

PUB/0879

సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క హైదరాబాద్ విభాగంపై పార్కింగ్ స్టాండ్, పే అండ్యూస్ టాయిలెట్లు మరియు వాణిజ్య ప్రచార ఒప్పందాలు.

ఇ-వేలం యొక్క షెడ్యూల్ క్రింద ఇవ్వబడింది:

| ఎస్. నం. | వర్గం | కేటలాగ్ నం. | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | పార్కింగ్ | HYB - PRKG -045 | పార్కింగ్ స్థలాల అవార్డు -06 స్టేషన్ల వద్ద, మాలాక్పేట్ (మెయిన్), సిద్ధిపేట్,అక్కనా-పేట్, అల్వాల్(ఇతరులు), గుండ్లాపోచాంగ్లీ మరియు రైల్వే స్టేషన్లు | 25.07.2025 | 11.30 | 12.50 |
| 2 | మరుగుదొడ్లు చెల్లించండి మరియు వాడండి. | HYB-PnU-KCG-002 | కాచెగుడా రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్ఫామ్ నంబర్ 1 లో పే మరియు వాడకం యొక్క ఆపరేషన్ & నిర్వహణ | 01.08.2025 | 11.30 | 12.00 |
| 3 | ADVT-EFF -202068 -1-25-1 ప్రకటనల రైలు బాహ్య (ఫుల్వేస్) | HYB - Mixed -003 | రైలు లోపలి భాగం. 127 89/12790 కాచిగుడా- ముర్డెస్వర్- కాచెగుడ మరియు 22715 /22716 కాచెగుడ - మదురై - కాచెగుడ ఎక్స్‌ప్రెస్ | 01.08.2025 | 10.00 | 10.30 |
| 4 | ADVT-LNT-201068-1-25-1 (ప్రకటనల రైలు ఇంటీరియర్) | HYB - Mixed -003 | రైలు నంబర్ 12789/ 12790 యొక్క వెలుపలి భాగం కాచెగుడ- ముర్డెస్వర్- కాచెగుడ మరియు 22715 / 22716 కాచెగుడ - మదురై - కాచెగుడ ఎక్స్‌ప్రెస్ | 01.08.2025 | 10.10 | 10.40 |
| 5 | MSS-HYB-MJF-GZ-91-25-1 (MISC. స్టాటిక్ సర్వీసెస్- గేమింగ్ జోన్) | HYB-ADVT -MSS -2 | మెట్టుగుడాలోని రైల్ కాలా రాంగ్ వద్ద స్నాక్స్ బార్‌తో టెన్నిస్ అకాడమీ ఏర్పాటు. | 01.08.2025 | 10.20 | 10.50 |
| 6 | MSS-HYB-JOO-SS-93- 25-1 (మిస్. స్టాటిక్ సర్వీసెస్- సెలూన్ సర్వీస్) | HYB - Mixed-003 | జమై ఉస్మానియా రైల్వే స్టేషన్ వద్ద యునిసెక్స్ సెలూన్ అందించడం | 01.08.2025 | 10.30 | 11.00 |
| 7 | MSS-HYB-VAR-THDPK-92 -25-1 (MISC. స్టాటిక్ సర్వీసెస్- ట్రావెల్ హెల్ప్‌ట్రావెల్లర్స్ ఇన్ఫర్మేషన్ అండ్ ప్రమోషనల్ కియోస్క్) | HYB - Mixed -002 | విద్యానాగర్ రైల్వే స్టేషన్ వద్ద కార్యాలయ ప్రాంగణం / మద్దతు డెస్క్ / ట్రావెల్ డెస్క్ ఏర్పాటు. | 01.08.2025 | 10.40 | 11.10 |
| 8 | ADVT-HYB-TMX -OSN-123-25-1 ప్రకటన- ఆన్ స్టేషన్ ఆవరణ (నాన్-డిజిటల్) | HYB-ADVT - 43 | స్టేషన్లలో ప్రకటనల హక్కులు టిమ్మపూర్, షాదనగ్గర్ మరియు జాడ్చెర్లా | 02.08.2025 | 11.30 | 12.00 |
| 9 | ADVT-HYB-GWD -OSN-113-25-1 అడ్వర్టైజింగ్-ఆన్‌స్టేషన్ ఆవరణ (నాన్-డిగిటై) | HYB-ADVT - 43 | స్టేషన్లలో ప్రకటనల హక్కులు GWD, KRNT, SRNR , SBBJ, VDI | 02.08.2025 | 11.30 | 12.00 |

A1079 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్


# ఆదిలాబాద్ ఆర్డీఓ కార్యాలయం డిప్యూటీ కలెక్టర్ దినేష్ కుమార్‌కు వీడ్కోలు పలికింది

## పాఠశాల సిబ్బంది, సంఘాలు

## ఆయన అంకితభావ సేవలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాయి



**సమయజ్యోతి, ఆదిలాబాద్, జూలై 19:** డిప్యూటీ కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆదిలాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు (ఆర్డీఓ) కార్యాలయంలో హృదయపూర్వక వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఆయన అంకితభావంతో ప్రజాసేవ చేయడంపై పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎం. శంకర్, శ్రీ శ్రీనివాస్, శ్రీ శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యా మరియు సిబ్బంది సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

సంబోధకులు శ్రీ దినేష్ కుమార్ యొక్క నీతి, పరిపాలనా కృషి మరియు విద్యా రంగానికి ఆయన చేసిన ముఖ్యమైన కృషిని ప్రశంసించారు. ప్రజల సమస్యలను దయతో పరిష్కరించే ఆయన దృక్పథాన్ని సమాజం ఎంతో గౌరవించింది అని పేర్కొన్నారు. "శ్రీ దినేష్ కుమార్ లాంటి అధికారులు, నిజాయితీతో, అంకితభావంతో పనిచేసే వారు ప్రజా పరిపాలనకు గొప్ప ఆస్తి. వారి కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది," అని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అన్నారు.

# శ్రీ విజేత లో ఆషాఢం గోరింటాకు.

**తాళ్లపూడి, జూలై 19సమయజ్యోతి**

ఆషాఢ మాసంలో ఆడపిల్లలు తమ చేతులకు, కాళ్ళకు గోరింటాకు పెట్టుకొని మురిసిపోతుంటారు. ఆచారం మాటున దాగిఉన్న ప్రయోజనాలు అనేకం అంటూ శ్రీ విజేత హై స్కూల్ లో శనివారం ఆషాఢం గోరింటాకు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు అందరూ తమ చేతులకు గోరింటాకు పెట్టుకొని కనువిందు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆషాఢం మాసం సాధారణంగా వర్షాకాలంలో వస్తుందని, వర్షాల కారణంగా వాతావరణం చల్లబడుతుంది, కానీ మన వంట్లో వేడి వాతావరణానికి తగ్గట్లుగా మారదు కాబట్టి గోరింటాకు పెట్టుకోవడం ద్వారా మన వంట్లో వేడి తగ్గడం, అదే విధంగా గోరింటాకు రోగనిరోధక లక్షణం కలిగి మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందని తెలిపారు. సాధారణంగా ఆడవాళ్లు బట్టలు ఉతికే సమయంలో సర్ఫ్ పౌడర్లు, డిటర్జెంట్ లు వాడడం వలన చేతి గోళ్ళు పాడవడం జరుగుతుంది, గోరింటాకు వేసుకోవడం వలన చేతి గోళ్ళు పాడవడం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, కరిష్మా, గంగారత్నం, సలోమి, సాయి లత, మేరీ కిరణ్మయి, నిస్సి, వెంకట్, ఆలీ, విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన పేదింటి ప్రదీప్, ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోయి మరణించారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, బాధిత కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.




# పర్యావరణం కాపాడుకోవాల్సిన భాద్యత అందరిది

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

పర్యావరణాన్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద వుందని మహా ముత్తారం మండలము ములుగు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా పాఠశాల ఆవరణ లో విద్యార్థులు టీచర్స్ కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆక్సిజన్‌కు మూలం. చెట్లు అని అవి కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయని మరియు వాతావరణ పరిస్థితులను నియంత్రించడంలో సహాయపడతాయని కిరణజన్య సంయోగక్రియ ద్వారా కార్బన్ డయాక్సైడ్‌ను ఆక్సిజన్‌గా మారుస్తాయని అన్నారు చెట్లు వాతావరణ ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయని మరియు నేల సంతానోత్పత్తిని మెరుగుపరుస్తాయని వర్షాలు కురిపించి వన్యప్రాణులు జీవించడానికి మరియు వృద్ధి చెందడానికి కూడా అవి చాలా ముఖ్యమైనవని అన్నారు చెట్లు సౌందర్యపరంగా ఆహ్లాదకరమైన ప్రకృతి దృశ్యాన్ని అందిస్తాయని అన్నారు అవి జీవులకు అనేక ప్రయోజనాలను అందిస్తాయని అన్నారు ఇళ్లలో పొలం గట్ల వెంట కూడా చెట్లు నాటాలని అన్నారు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్ సకారం నాయక్ కామిడి సతీష్ రెడ్డి ఎస్ చంద్ర కళ సుధాకర్ రెడ్డి పి ఈ టీ వెంకటేష్ ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్ పాల్గొన్నారు.





# శస్త్ర చికిత్సలకు 4 లక్షల ఎల్ఓసిలు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన జక్కుల పరన్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కొరకు హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వైద్యులు కిడ్నీ మార్పిడి చేయాలని సూచించగా, అతని అమ్మ భూదేవి కుమారుడికి కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. వారి శస్త్ర చికిత్స ఖర్చులకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, జక్కుల పరన్ కు 2.50లక్షల ఎల్ఓసి, భూదేవికి 1.50 లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# సలహాలు ఇస్తే స్వాగతిస్తాం..

## దుష్ప్రచారం చేస్తే నిలదీస్తాం : రామార్తి గోపి

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

సలహాలు ఇస్తే స్వాగతిస్తాం.. దుష్ప్రచారం చేస్తే నిలదీస్తామని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామార్తి గోపి, రాష్ట్ర ఎన్ఎస్యుఈ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ తో కలిసి విలేకరుల సమావేశం మాట్లాడారు. గతంలో 10 సం.లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విచ్చలవిడిగా అవినీతి చేస్తేనే, ప్రజలు బిఆర్ఎస్ ను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు చేశారని, ఐనను బి ఆర్ ఎస్ కు జ్ఞానోదయం కలగలేదని, గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రాష్ట్రంలో హరీష్ రావు, కేటీఆర్, జిల్లాలో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. వేల్పూర్ గ్రామంలో గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులను ఆదుకోవడం లేదని మాట్లాడడం జరిగిందని, కానీ వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో ఇబ్బందులు పడుతున్న గల్ఫ్ కార్మికుల కోసం ఎన్ఆర్ఐ సెల్ ను ఏర్పాటు చేసి, గల్ఫ్ బాధితులకు సహాయం అందిస్తుందని, కానీ ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరచాలనే ఆలోచనతో ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు సహాయం అందించడం లేదని ఆరోపించారని అన్నారు. దీన్ని అవాస్తవమని సాక్ష్యాలతో మీకు నిరూపిస్తామని ప్రభుత్వం





గల్ఫ్ బాధితులకు ఇచ్చిన సహాయ వివరాలు నీకు తెలిసేలా కనువిప్పు చేస్తామని మా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రెండు రోజుల ముందే పత్రిక ప్రకటన చేసి, ఈ నెల 17న వేల్పూర్ గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద సాక్ష్యాలతో వచ్చి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు చేస్తామని చెప్పడం జరిగిందని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాడి చేసే ఆలోచన లేదని, కానీ ఆ సంఘటనను ఘర్షణ వాతావరణం లోకి తీసుకు వెళ్ళింది కేవలం ప్రశాంత్ రెడ్డి అని, సాక్ష్యాలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకుంటే ఎక్కడికక్కడ వారు ఆగిపోవడం జరిగిందని అన్నారు. కానీ ఎలాగైనా ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాలని ప్రశాంత్ రెడ్డి తమ్ముడు అజయ్ రెడ్డి, ఒకరోజు ముందుగానే 40 మంది బిఆర్ఎస్ గుండాలను ఇంట్లో ఉంచుకోవడం జరిగిందని, గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సహాయ వివరాలు ఇవ్వడానికి వెళ్లిన నంగి దేవేందర్ రెడ్డి పైన బిఆర్ఎస్ గుండాలు దారుణంగా దాడి చేశారని, ఎందుకంటే అధికారం పోగానే ప్రశాంత్ రెడ్డి ఇంట్లో నిద్రపోతూ సమాజంలో తిరగటం లేదు వాస్తవాలు ఆయనకి తెలుసో లేదో అని వెళ్ళాడు కానీ ఒకవేళ దాడి చేయడానికి వెళ్లుంటే ఒక్కడు వెళ్లేవాడు కాదు. ఒంటరిగా వచ్చిన నంగి దేవేందర్ రెడ్డి పైన బిఆర్ఎస్ గుండాలు తీవ్రంగా దాడి చేయడం ఖండిస్తున్నామని రామ్మర్తి గోపి అన్నారు. ప్రశాంత్ రెడ్డికి తన మాటలపైన చిత్తశుద్ధి ఎందుకు గాంధీ విగ్రహం దగ్గరికి రాలేదో చెప్పాలని, కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సానుభూతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తుందని అవాస్తవాలు ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే గాంధీ విగ్రహం దగ్గరికి రమ్మని చెప్పిందని వివరించారు.గతంలో తెరాస నాయకులు చేసినట్టు అక్రమ కేసులు పెట్టించడం, ప్రతిపక్ష నాయకులకు వేధించడం చేస్తే ఒక్క తెరాస నాయకుడు కూడా రోడ్డుపై తిరగడానికి ధైర్యం చెయ్యడని, మేము ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నాం కాబట్టే తెరాస నాయకులు ధైర్యంగా తిరుగుతున్నారని అన్నారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే తీసుకుంటాము కానీ ప్రభుత్వం పై తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా బాజీరెడ్డి గోవర్ధన్ ఏదో మాట్లాడాలని మాత్రమే మాట్లాడారని, ఆయనకు విషయాలపైన అవగాహన లేదని, ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అవాస్తవాల్ని బయటకు తీసుకురావద్దని హితవు పలికారు. మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుగా మాట్లాడితే గ్రామ గ్రామాన తరిమి కొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, నగర మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, డిసిసి ప్రతినిధి ప్రమోద్, శోభన్, జిల్లెల రమేష్, అవిన్, బోటి వినోద్ కుమార్, నరేంద్ర సింగ్, సుంకేట విశాల్ పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని కనీస నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు గైకోవాలంటూ శనివారము ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, మండల జిల్లా, విద్యా అధికారులను కోరారు. అధికారులు ఈ అంశంపై ఉపేక్షిస్తే, ఊరుకోమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాఠశాల ఏడాది ఫీజులను ఒకేసారి చెల్లించాలని, ఎగ్జామ్ ఫీజులు గేమ్స్ ఫీజులు, ప్రత్యేక తరగతులు, బస్సు ఫీజులు అంటూ ఇష్టారాజ్యంగా ఫీజుల వసూళ్ల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని, ఇంటర్ డిగ్రీ ఫెయిల్ అయిన అభ్యర్థులతోనే విద్యా, బోధన చేయిస్తున్నారని, పాఠశాలల్లో ఆట స్థలాలు, ఫైర్ సేఫ్టీలు లేవని, మరుగుదొడ్లు సరిగా లేవని, పాఠశాలల్లో ఫీజుల పట్టికలు ఏర్పాటు చేయాలని, బీఈడీ ఉపాధ్యాయుల్లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు.

# బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**



నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమల పూడి రవికుమార్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతుల నిర్వహణ, అధ్యాపకుల పనితీరు ను స్వయంగా పరిశీలించారు. కళాశాల ఆవరణ లో స్వయంగా తిరుగుతూ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో జిల్లాలో నే అత్యధికంగా అడ్మిషన్లను చేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా వంద శాతం ఫలితాలను సాధించేందుకు ఇప్పటినుండే అన్ని సబ్జెక్ట్ ల అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ అధ్యాపకులు బోధన తీరును మెరుగుపరుచుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ కళాశాల లో విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ సూచించిన టైం టేబుల్ ప్రకారము తరగతులను నిర్వహించాలని అన్నారూ. కళాశాలలో అధ్యాపకేతర సిబ్బంది అడ్మిషన్ ల పనిని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి యొక్క డేటాను కంప్యూటర్ల లలో నిక్షిప్తం చేయడంతో పాటు అపార్ నెంబర్లను, పెన్ నెంబర్ ల పని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో అవసరమైన మరమతులు, ఫర్నిచర్, విద్యుత్ మరమ్మతులు తదితర అవసరాలను తీర్చేందుకుగాను ఇంటర్ బోర్డు నిధులను కేటాయించిందని ఈ నిధుల ద్వారా కళాశాలలో సమస్యలు పరిష్కరించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కు సూచించారు. కళాశాలను అని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ప్రిన్సిపల్ శ్రీ బుద్ధిరాజ్ ను జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి రవికుమార్ ఈ సందర్భంగా అభినందించారు

# మినీ సబ్ జూనియర్ అండర్-13 సాఫ్ట్ బాల్ బాల బాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

**సమయజ్యోతి న్యూస్ జూలై 19 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఎం ఈ ఓ కిషన్ గుప్తా మరియు జడ్పీ సెకండరీ పాఠశాల ప్రధానపాధ్యాయులు భూమన్న ప్రారంభించారు.దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు గోడం జ్యోతిరామ్. నిర్వాహక కార్యదర్శి ఎస్ కే అఖిల్ మరియు పాఠ శాల సిబ్బంది మరియు పీడీలు షబీర్.జబ్బర్. శైలజ. అక్షయ. మదన్. గౌతమ్. యశ్వంత్. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నదమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్య కృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అయాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్త్యయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్,జూలై19(సమయజ్యోతి):**

ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

# ఈగలపెట్ట, దోమలపెంట పేర్లు మార్పుకృష్ణగరి,బ్రహ్మగిరిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

శ్రీశైలం సమీపంలోని ఈగల పెంట, దోమల పెంట పేర్లు మారాయి. ఈగల పెంట, దోమల పెంట గ్రామాల పేర్లు మార్చుతూ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈగల పెంటను కృష్ణ గిరి, దోమల పెంటను బ్రహ్మగిరిగా మార్చింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు కొత్త పేర్లతో మార్చాలని అధికారులు ఆదేశించారు. శ్రీశైలం వెళ్లే మార్గంలో కనిపంచే ఈ గ్రామాలు అక్కడి టూరిస్టులను ఆకర్షిస్తాయి. ఈ పేర్లేరటి వింతగా ఉన్నాయనుకుంటారు అందరూ. నాగర్ కర్నూలు జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ గ్రామాలను తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 చట్టం ప్రకారం దోమలపెంటను బ్రహ్మగిరిగా, ఈగలపెంటను కృష్ణగిరిగా అధికారికంగా ప్రకటించిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పేర్లు మార్చాలని తాను కూడా అన్ని శాఖల అధికారులను ఆదేశించానని చెప్పారు.

# కార్ల షోరూమ్‌లోకి వరద

## పోలీసుల సాయంతో బయటపడ్డ సిబ్బంది

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది సిబ్బంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. హైడ్రా బృందం రంగంలోకి దిగి షోరూమ్ వెనుక వైపు నుంచి వారిని తరలించారు. బోట్ల ద్వారా వారిని బయటకు తీసుకొచ్చారు.

# కెటీఆర్‌కు ఆయన భాషలోనే సమాధానం ఇస్తాం

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విమర్శలు

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వివిధ ఆరోపణలు చేస్తూ కేటీ-ఆర్‌ను బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. కేటీఆర్ కంటే నేను గట్టిగా తిట్టగలుగుతా. కేదార్‌తో మాకు సంబంధం లేదంటున్నావు. కానీ కేదర్‌కి డ్రివెన్ కంపెనీ ఉంది. నీ బామ్మర్ది రాజ్ పాకాల వాడే కారు కేదర్ కంపెనీ పేరుతో ఉంది. సంబంధం లేకుంటే కేదర్ కంపెనీ కారును ఎందుకు వాడుతున్నాడని బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో కోర్టు చెప్పింది ఒకటి, నువ్వు వక్రీకరించింది ఇంకొకటి. ఇది కోర్టు ధిక్కరణ కిందకి వస్తుంది. 48 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు వెళ్తా అని హెచ్చరించారు. డ్రగ్స్ టెస్టులో బయట పడకుండా డిటాక్స్ చేసుకుని వచ్చావు కేటీఆర్. ఏం -టెస్టులు చేయించావు అని చెప్పు అని నిలదీశారు. కేదర్ మరణంపై మాట్లాడుతూ, 'కేదర్ చనిపోయినప్పుడు మాజీ ఎమ్మెల్యేలు లేరా? సిఎం చెప్పింది అబద్ధమైతే, కేటీఆర్ నువ్వు లేఖ రాసి విచారణ కోరాలి. నేను కూడా సిఎంకి లేఖ రాస్తా. విచారణకి సిద్ధమా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా బల్మూరి వెంకట్ సవాల్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ మేము చేయలేదు అంటున్నావు. కేటీఆర్, కేసీఆర్ - లైడిటె-క్టర్ టెస్ట్ కి వస్తారా? బహిరంగ చర్చకు రా కేటీఆర్. నీ కంటే నా ప్రోటోకాల్ పెద్దది. నేను చెప్పిన అంశాలపై చర్చకు రావాలి. ఇష్టం వచ్చినట్టు- మాట్లాడితే 'ఎందిరా కేటీఆర్' అనాల్సి వస్తుంది. ఇవాళ్టి నుండి కేటీఆర్ ప్రవర్తన ఎలా ఉంటే, మా ప్రవర్తన అట్లానే ఉంటుందని బల్మూరి వెంకట్ హెచ్చరించారు.

# నో బ్యాగ్‌డేలో ఆకట్టుకున్న విద్యార్థులు

**కరీంనగర్,జూలై19(సమయజ్యోతి):**

జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే పాలసీని తీసుకొచ్చిన విషయం తెలిసందే. రోజూ కేజీలకొద్దీ బ్యాగులు మోస్తూ ఇబ్బంది పడే విద్యార్థులకు నెలలో ఒకరోజు పుస్తకాల మోత లేకుండా.. స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ స్కూల్ లో నిర్వహించిన నో బ్యాగ్ డే కార్యక్రమం ఆకట్టుకుంది. దేశంలోని వివిధ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టూడెంట్స్ చేసిన ప్రోగ్రామ్స్ ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా .. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయులు. ప్రతినెల మూడో శని వారం పుస్తకాల సంచులు లేకుండా స్కూలుకు వచ్చేలా నో బ్యాగ్స్ డే కార్యక్రమం ఈ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. హర్యాణా సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు ప్రదర్శించారు. హర్యాణా సంప్రదాయ దుస్తులు ధరించి, జానపద నృత్యాలతో అలరించారు. హర్యాణా భాష, ఆచారాలు, ఆహారం, వేషభూషణాలపై విద్యార్థుల ఆకర్షణీయ ప్రదర్శనలు చేశారు. ఆ తర్వాత తెలంగాణ బోనాల పండుగను కూడా ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పోతరాజు వేషాలు వేయించి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్థానికులు చూసి మెచ్చుకున్నారు.

# మన సంస్కృతిని కాపాడుకోవాలి

## తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ- ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.

# నీలగిరి కొండల్ల అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం

**చెన్నై,జూలై19(సమయజ్యోతి):**

తమిళనాడులోని నీలగిరి కొండల్లో అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం అయింది. రెండు సాధారణ చిరుతలతో పాటు- నల్ల చిరుత కనిపించింది. వాటితో కలిసి తాపీగా నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. తమిళనాడు రాష్ట్రం నీలగిరి అడవుల్లో ఓ రహదారిపై రెండు చిరుతలతో కలిసి బ్లాక్ పాంథర్ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రహదారిపై దర్జాగా నైట్ వాక్ చేస్తూ వెళ్లాయి. నల్ల చిరుతకు బాడీ గార్డులుగా మరో రెండు సాధారణ చిరుతలు వెళ్లడం కనిపించాయి. ప్రపంచంలో పలు దేశాల్లో మాత్రమే నల్ల చిరుత అరుదుగా దర్శనమిస్తోంది. అంతేకాకుండా సాధారణ చిరుతలు, నల్ల చిరుతల మధ్య తీవ్రమైన వైరం ఉంటు-ంది. అలాంటిది సాధారణ చిరుతలతో కలిసి నల్ల చిరుత కలిసి నడవం వన్యప్రాణుల సంరక్షణ నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

------------

# సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహనా

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

సైబర్ క్రైమ్ మరియు ఆన్లైన్ చీటింగ్ అంశాలపై బాల్కొండ మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శైలేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ లో భాగంగా ఓటిపి ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్, ఫిషింగ్ మరియు ఈ కామర్స్ మోసాల పై అవగాహన కల్పించారు. అమ్మాయిలకు సోషల్ మీడియా వల్ల నష్టాలు, ఇబ్బందులకు గురికాకుండా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహాత్మ జ్యోతి పూలే ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జడ్పీటీసీ, ఎంపీటిసి, సర్పంచ్ ఎన్నికల బ్యాలెట్, సామాగ్రిని పరిశీలించిన ఎంపీఓ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

స్థానిక సంస్థల ఎన్నికలు జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు నిర్వహణలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు అమరచింత ఎంపీడీఓ కార్యాలయంకు శనివారం ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలు, మెటీరియల్ ను పంపించారు. అట్టి బ్యాలెట్, ఎన్నికల సామాగ్రిని ఎంపీఓ నర్సింహాయ్య, జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి గదిలో భద్రపరిచారు.



# హియరింగ్ ఎయిడ్ కిట్ అందజేసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ జూలై 19 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండలం లోని కనుగుట్ట గ్రామానికి చెందిన నవ్య రిషిక కి హియరింగ్ ఎయిడ్ కిట్ కావాలి అని గత కొన్ని రోజుల క్రితం అశ్విన్ రెడ్డి అన్న దృష్టికి తీసుకెళ్లగా అన్న బాలిక ఆరోగ్య పరిస్థితి ని అడిగి యోగ క్షేమాలు తెలుసుకొని స్పందించి తప్పకుండ ఇప్పిస్తానని ఆరోజు హామీ ఇచ్చి నేడు 3,45000 రూపాయలు విలువైన హియరింగ్ ఎయిడ్ కిట్ ని నవ్య రిషికకు అందచేశారు అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో రిషిక ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించాలని రిషికకు తాను అండగా ఉంటానని తెలియచేసారు. రిషిక తండ్రి రాజు మాట్లాడుతూ నా కూతురికి హియరింగ్ ఎయిడ్ వచ్చేలా కృషి చేసినందుకు అశ్విన్ కి తమ్ముడు అనీష్ కి ధన్యవాదములు తెలియచేస్తూ అశ్విన్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్, ప్రవీణ్, మహేష్, రామ్ లక్ష్మణ్ గౌడ్, భాశెట్టి శివ,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రెండున్నర లక్షల ఎల్ఓసిని అందజేత

**సమయజ్యోతి న్యూస్**

**ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

గుండెజబ్బుతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ లో చేరిన ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన డ్యాగల భువనేశ్వర్ శస్త్ర చికిత్సకు నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, రెండున్నర లక్షల ఎల్ఓసిని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు, వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

## రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య- ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర,





రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ రాథోడ్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూలై 22 న ఆర్టీఐ కమిషన్ ఎదుట హాజరు కావాలని అమరచింత మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమర చింత గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీ ఏర్పడిన వరకు వారసత్వ, పారిశుధ్య, ఇతర ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఏ ప్రాతిపదికన నియామకాలు చేశారని అమరచింత కి చెందిన నిరుద్యోగ యువకుడు ఆర్టీఐ నీ ఆశ్రయించాడు. వివరాలు ఈ విధంగా ఉన్నవి. కొంగరీ కృష్ణమూర్తి తండ్రి కొంగరీ అంబదాస్ 44 ఏళ్ళు గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీ ఏర్పడే వరకు బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. 2019 లో కొత్తగా అమరచింత మున్సిపల్ ఏర్పాటు కాగా 2020 లో ఏర్పడిన కొత్త పాలక వర్గం వారసత్వ నియామకాలు జరిపారు. అందులో తల్లితండ్రుల స్థానంలో తమ వారసులను తీసుకోగా అంబదాస్ కుమారుడు నీ పాలకవర్గం సభ్యులు తమ కుటుంబం పై కక్ష్య సాధింపులతో, ఒంటెద్దు పోకడలతో వారి కుటుంబం పై పగబట్టి వారిని విధులోకి తీసుకోకుండా అన్యాయం చేశారు. ఈ విషయం పై పలుమార్లు వనపర్తి కలెక్టర్ కి ప్రజావాణి ద్వారా పిర్యాదు లు చేసిన అధికారుల నుండి స్పందన రాకపోవడం తో సెప్టెంబర్ 21-2024 లో మొదటి సారిగా వివిధ రకాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలు ఎలా జరిపారని, మున్సిపాలిటీలో కారుణ్య నియామకాలు ఎలా జరిపారని దానికి సంబంధించిన ప్రభుత్వం నుంచి జీవో కాపీలు,కౌన్సిల్ తీర్మాన కాపీలు. నిరుద్యోగుల నుంచి స్వీకరించిన దరఖాస్తులు కావాలని అమర చింత మున్సిపల్ కమిషనర్ కి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. అయన కోరిన సమాచారం కమిషనర్ నుంచి సరిగా రాకపోవడం తో నవంబర్ 6.2024 న మొదటి అప్పీలేట్ అధికారి కి దరఖాస్తు పెట్టగా అక్కడ సరిఅయిన వివరాలు అందక పోవడం తో రెండవ అప్పీలేట్ అధికారి సమాచార హక్కు చట్టం చైర్మన్ హైదరాబాద్ ను ఆశ్రయించాడు. గత 2 ఏళ్లుగా ఆర్. టి. ఐ. చైర్మన్ నియామకాలు లేక పోవడం తో ప్రభుత్వం కొత్తగా చైర్మన్ నియమించడం తో పిటిషన్ దారుడు లేఖ తో స్పందించి ఈ నెల 22 న ఉదయం 10:30 గంటలకు సరిఅయిన




ఆధారాలతో కమిషన్ ఎదుట హాజరు కావాలని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మొదటి అప్పీలేట్ అధికారి అయిన అమర చింత మున్సిపల్ కమిషనర్ కి ఆర్. టి. ఐ కమిషన్ హైదరాబాద్ నుంచి నోటీసులు జారీ చేశారు. అమరచింత కు చెందిన నిరుద్యోగుడు కొంగరి కృష్ణమూర్తి తనకు జరిగిన అన్యాయంను గత 5 ఏళ్లుగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకోని పోయిన వారు అయన విషయం పేడ చెవిన పెట్టడంతో ఆ యువకుడు పట్టు వదలని విక్రమార్కుడు లాగా అవినీతి తిమింగలాలను బయటపెట్టాలని సంకల్పంతో దుర్మార్గుడి ఆక్రందనల కన్నా మంచి వాడి మౌనం ప్రమాదకరంగా ఉంటుందని ధైర్యంగా అధికారులపై తనకు జరిగిన అన్యాయాన్ని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ చైర్మన్ కు పిర్యాదు చేయడం తో వారు స్పందించి మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు పంపడంతో కొంగరి కృష్ణమూర్తికి అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు.

# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 19.**

మామడ మండలంలోని కొరటికల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు.ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు స్వయంగా భోజనం వడ్డించారు. తర్వాత చిన్నారులతో కలిసి కూర్చొని ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం తిన్నారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నీరు పోసిన కలెక్టర్, ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు ఆదర్శం..

**కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖా పతకానికి ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య ఎంపిక..**

**ఆగస్టు 15న దేశ రాజధానిలో అవార్డు స్వీకరణకు ఆహ్వానం..**

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

సంఘాలకు రుణాలు అందిస్తూ...రికవరీ చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నది. మహిళల ఆర్థిక అభివృద్ధికి మద్దత్తుగా నిలుస్తూ... వారి ప్రగతిలో భాగమవుతున్నది. సామాజిక రుగ్మతలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అవార్డ్ కు ఎంపిక అయిన ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య పై ప్రత్యేక కథనం..

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య 2004లో ఏర్పాటు అయింది. స్వయం సహాయక సభ్యులకు లకు సేవలందిస్తోంది. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 విలేజ్ ఆర్గనైజేషన్(వీఓ)లు ఉండగా, స్వయం సహాయక సంఘాలు 12,472 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఇప్పటి దాకా మొత్తం రూ. 59 కోట్ల రుణాలు పంపిణీ చేసింది. 99 శాతం రికవరీ చేశారు. దాదాపు రూ. 41,28,000 నిల్వలతో మండల సమాఖ్య విజయవంతంగా కొనసాగుతున్నది.

**ఇందిరా మహిళా శక్తి పథకం కింద...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కింద మండలంలోని ఆయా గ్రామాల్లో మొత్తం రూ. కోటి ముప్పై లక్షల విలువైన స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయించారు. గేదెల పెంపకం, క్యాంటీన్లు, కుట్టు మిషన్లు, కోడి పిల్లల పెంపకం తదితర యూనిట్లు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

ఆర్థిక, సామాజిక సేవలు అందిస్తూ..

ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదేళ్లకు పైగా ఎస్ హెచ్ జీ సభ్యులకు రుణాలు అందించడం వాటిని క్రమం తప్పకుండా చెల్లించేలా చూడడం సభ్యులకు బీమా కల్పించడం తదితర సేవలు అందిస్తుంది. ఎస్ హెచ్ జీ సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు.

అదేవిదంగా సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురి కావద్దని, పల్స్ పోలియో, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు జీవనోపాదులు పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

**22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సి.ఎల్.ఎఫ్) ఎంపిక**

దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలందిస్తున్న మండల సమాఖ్యలకు అవార్డులు అందించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమాఖ్యల పనితీరును పరిశీలించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ లో భాగంగా ఉత్తమ సేవలు అందిస్తున్న మండల సమాఖ్య లను గుర్తించి ఆత్మ నిర్భర్ సంఘటన్ అవార్డు 2024 ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి దేశవ్యాప్తంగా 22 మహిళా సంఘాలను ఎంపిక చేసింది.

అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22 క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సీఎల్ ఎఫ్)లు ఎంపిక కాగా.. సదరన్ రీజియన్ కింద రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు లేఖ అందింది. రానున్న ఆగస్టు 15వ తేదీన స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఎర్రకోట వద్ద నిర్వహించనున్న అవార్డుల ప్రధాన ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందింది. ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అక్కడికి వెళ్లి అవార్డును స్వీకరించనున్నారు.

**మహిళా సంఘాల సభ్యులకు కలెక్టర్ అభినందన..**

ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలందించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, అలాగే మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. దీనికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

**నిరంతర ఆదాయానికి గ్యాస్ ఏజెన్సీ మంజూరు**

ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్యకు నిరంతర ఆదాయం వచ్చేలా గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలని డీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీతో మండల సమాఖ్య ఆర్థికంగా మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

**ఎస్.హెచ్.జీ రుణాలకు వడ్డీ తిరిగి చెల్లింపు**

ఈనెల 17,18 తేదీలలో వేములవాడ అర్బన్ మండలంలోని 365 ఎస్ హెచ్ జీ లకు రూ. 46.84 లక్షలు, వేములవాడ రూరల్ మండలంలోని 442 ఎస్ హెచ్ జీ లకు రూ.58.81 లక్షలు, చందుర్తి మండలంలోని 613 ఎస్ హెచ్ జీ లకు రూ.82.50 లక్షలు, రుద్రంగి మండలంలోని 325 ఎస్ హెచ్ జీలకు రూ.41.61 లక్షలు, కోనరావుపేట మండలంలోని 910 ఎస్ హెచ్ జీ లకు రూ. 113. 32 లక్షలు, మొత్తం 2655 ఎస్ హెచ్ జీ లకు రూ. 3 కోట్ల 43 లక్షల వడ్డీ చెల్లించారు.

సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి మండలంలోని 926 ఎస్ హెచ్ జీ లకు రూ. 124.40 లక్షలు, గంభీరావుపేట మండలంలోని 1004 ఎస్ హెచ్ జీ లకు రూ.141.34 లక్షలు, ముస్తాబాద్ మండలంలోని 1018 ఎస్ హెచ్ జీ లకు రూ. 138.68 లక్షలు, వీర్నపల్లి మండలంలోని 280 ఎస్ హెచ్ జీ లకు రూ.34.76 లక్షలు, ఎల్లారెడ్డిపేట మండలంలోని 1022 ఎస్ హెచ్ జీ లకు రూ.150.85 లక్షలు.. మొత్తం 4250 ఎస్ హెచ్ జీ లకు రూ. 5కోట్ల 90 లక్షల వడ్డీ పంపిణీ చేశారు.

బోయినపల్లి మండలంలోని 696 ఎస్ హెచ్ జీ లకు రూ. 98.90 లక్షలు, ఇల్లంతకుంట మండలంలోని 951 ఎస్ హెచ్ జీ లకు రూ.145. 51 లక్షల వడ్డీ చెల్లించారు. జిల్లాలో మొత్తం 8552 ఎస్ హెచ్ జీలకు రూ. 11 కోట్ల 77 లక్షల 52 వేల వడ్డీ తిరిగి పంపిణీ చేశారు.

**ఇందిరా మహిళా శక్తితో ఆదాయం**

బండారి స్వాతి, క్యాంటీన్ నిర్వాహకురాలు, ఇల్లంతకుంట

మాది ఇల్లంతకుంట. నాకు ఇద్దరు పిల్లలు. సంఘంలో చేరకముందు నా భర్త చేసే గీతా కార్మికుడు సంపాదనతో పిల్లల చదువు కుటుంబ పోషణ భారంగా ఉండేది. మూడేండ్ల క్రితం నా భర్త చనిపోయారు. నాకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఏదైనా వ్యాపారం ప్రారంభించాలని ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.మూడు లక్షలు రుణం తీసుకొని క్యాంటీన్ ఏర్పాటు చేసుకున్న. ఫుడ్ ఆర్డర్ పైన అవసరమైన వారికి వండి ఆదాయం పొందుతున్న. రుణ వాయిదాలు చెల్లిస్తూ పిల్లలను చదివిస్తూ సంతోషంగా ఉన్న. ఆర్థిక తోడ్పాటు అందించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులకు ధన్యవాదాలు.

**రెండు నెలల్లో 70 వేల ఆదాయం..**

గొట్టం కవిత, సోమారంపేట,

ఇల్లంతకుంట మండలం

మాది ఇల్లంతకుంట మండలం సోమారంపేట. నేను సంఘంలో చేరక ముందు వ్యవసాయ కూలీ చేస్తూ బీడీలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాము. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందుతూ కూతురు వివాహం చేశాను. నా భర్త నేను కలిసి పౌల్ట్రీ ఫారం కొరకు లింకేజ్ శ్రీ నిధి, వీఓ నుంచి కలిపి రూ. 2.50,000 లక్షల రుణం తీసుకుని షెడ్ నిర్మించుకుని బాయిలర్ కోళ్లను పెంచాము. ఇందిరా మహిళా శక్తి కింద రూ.మూడు లక్షల రుణం తీసుకొని 2500 ఒకరోజు కోడి పిల్లలు తెచ్చి ఐదు వారాలు పెంచి మండలంలో విక్రయించడం ద్వారా రెండు నెలల్లో రూ.70 వేల ఆదాయం పొందాము. మళ్లీ 2500 కోడిపిల్లలను పెంచుతున్నాము. తక్కువ రోజుల్లో ఎక్కువ ఆదాయం పొందుతూ సంతోషంగా జీవిస్తున్నాము. మాకు అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సర్, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**మరింత మందికి ఉత్తమ సేవలు అందించాలి**

**సందీప్ కుమార్ ఝా, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.**

ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు ఎస్ హెచ్ జీ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దేలా కృషి చేయాలి. మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెంది ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు నిరంతరం మహిళలకి మద్దతుగా ఉండాలి. మరింత మందికి ఉత్తమ సేవలు అందించి ఉన్నత స్థానాలకు ఎదగాలి.



# 21న ఆదివాసి సంఘాల బంద్ ను జయప్రదం చేయండి

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

ఆదివాసీల ఉనికి అస్తిత్వం మనుగడను దెబ్బతీసే టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ను కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీ ఓ నెం.49ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 21న ఆదివాసి సంఘాలు తలపెట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ కు అన్ని వర్గాల ప్రజలు, వాణిజ్య వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంద్ ను విజయవంతం చేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో గల ఆదివాసి విజ్ఞాన కేంద్రం వద్ద ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల రాజ్యాంగ పరమైన చట్టాలు హక్కులను తుంగలో తొక్కి టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ను విస్తరిస్తామనటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలలో ఆదివాసులకు గల రాజ్యాంగ పరమైన చట్టాలు, హక్కులు అమలు విషయంలో ఫారెస్ట్ అధికారులు వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టినారు. ఇలాంటి అధికారుల వలననే ఆదివాసీల బతుకులు చిద్రమవుతున్నాయని ఆయన వాపోయారు. ప్రభుత్వాలకు ఆదివాసీల జీవితాలకన్నా, వన్యమృగాల ప్రాణాలు ముఖ్యమైనాయని, టైగర్ కన్జర్వేషన్ పేరుతో ఆ ప్రాంతాన్ని పెట్టుబడి దారులకు, ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు జరుగుతున్నట్లు ఆయన అనుమానం వ్యక్తపరిచినారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ జీ ఓ ను రద్దు చేసే వరకు నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయి బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉఇకె రవి, రాష్ట్ర కోశాధికారి కొమరం అనిల్ కుమార్, నాయకులు తాటి ప్రవీణ్, మదావి ఆనంద్, దుర్వ కోసేరావు తదితరులు పాల్గొన్నారు.



# బాల్కొండలో అంబరాన్ని తాకిన బోనాల సంబరాలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ లో శనివారం బోనాల సంబరాలు అంబరాన్ని తాకాయి. విద్యార్థులు పోతరాజు, వివిధ అమ్మవారి రూపాల్లో అలంకరణ చేసుకొని బాల్కొండలోని అనే కార్యాలయాల్లో బోనాలు సమర్పించారు అనంతరం వెంకటేశ్వర హైస్కూల్లో జరిగిన సంస్కృతి కార్యక్రమాలు అమ్మవారి రూపంలో పలు నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కె రామలక్ష్మి, హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




# జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

డిచ్పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలని పాఠశాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆఫీస్ రూంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశమై, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా, టెండర్ ప్రక్రియ పూర్తయిందా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. సిబ్బంది అటెండెన్స్, ఇతర రికార్డులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల రోజువారీ దినచర్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, డిచ్పల్లి తహసీల్దార్ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# వయో వృద్ధుల డే కేర్ సెంటర్ నిర్వాణకు దరఖాస్తుల ఆహ్వానం

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లాలో వయో వృద్ధుల కొరకు ఏర్పాటు చేయనున్న ఒక మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నిర్వహణ మరియు సేవలు అందించడానికి స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా శనివారము జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె రసూల్ బి ఒక ప్రకటనలో తెలిపారు. 3సంవత్సరాల అనుభవం కలిగి డే కేర్ సెంటర్స్, వృద్ధాశ్రమాలు, చిల్డ్రన్ హోం, వెల్ఫేర్ హోమ్స్ గతంలో నిర్వహించిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఇట్టి దరఖాస్తులకు గడువు చివరి తేదీ: 20– 25.07.2025 లోపు దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తులతో పాటు సంబంధిత ధ్రువ పత్రాలతో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ రూం నెంబర్ 17, కలెక్టరేట్లో సమర్పించాలి. దరఖాస్తు కొరకు జిల్లా వెబ్‌సైట్ నుండి డౌన్లోడ్ చేయాలి.

# హెచ్ సి ప్రధాన న్యాయమూర్తికి షబ్బీర్ అలీ శుభాకాంక్షలు

సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

శనివారం రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. చేసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# 22న కేజీబీవీల్లో ఇంటర్ ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఈనెల 22న పాఠశాల స్థాయిలో నిర్వహణరాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో వివిధ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు, ప్రతి కేజీబీవీ పాఠశాల స్థాయిలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడతాయి. కేజీబీవీ (బోయినపల్లి) బైపిసి 18, ఎంపిల్లి 27, వేములవాడ అర్బన్.. సీఈసీ 20, ఏఐ అండ్ ఎంఎల్ 25, కేజీబీవీ ఇల్లంతకుంట ఎంపీసీ 14, బైపీసీ నాలుగు, కేజీబీవీ రుద్రంగి ఎంపీసీ నాలుగు, కేజీబీవీ వీర్నపల్లి ఎంపీసీ 20, బైపిసి ఒకటి, తంగళ్ళపల్లి కేజీబీవీ సీఈసీ 5, గంభీరావుపేట్ కేజీబీవీ సిఇసి 15. అర్హత కలిగిన విద్యార్థినులు తగిన ధృవపత్రాలతో హాజరై సీటు కోసం దరఖాస్తు చేయాలి. ముఖ్య వివరాలు: స్పాట్ అడ్మిషన్ తేదీ: 22.07.2025.. స్థలం: సంబంధిత కేజీబీవీ పాఠశాల. అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత ఆవశ్యక పత్రాలు:10వ తరగతి మెమో, టీసీ,ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 3. వెంట తెచ్చుకోవాలి.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు బ్యాగులు,నోటుబుక్స్ వితరణ

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్:

విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలని సమయాన్ని వృధా చేయరాదని పోలీస్ కానిస్టేబుల్ సొగల సుధాకర్ అన్నారు వారి తల్లి దండ్రులు స్వర్గీయ సొగల లక్ష్మి బాయి -బుచ్చన్నల జ్ఞాపకార్థం గుడిహత్నూర్ మండలంలోని కోల్హారి గూడలో గల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం బ్యాగులు ,నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్ లను మండల విద్యాధికారి ఉదయ్ రావ్ చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ సందర్బంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు అందరు తమ తమ పిల్లల్ని బడికి పంపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయుటకు కృషి చేయాలని అన్నారు. పేదరికాన్ని జయించుటకు ఏకైక మార్గం విద్య అని ఆయన అన్నారు విద్యార్థులు పట్టుదలతో విజయతీరాలను చేరే వరకు నిర్విరామంగా కృషి చేయాలని క్రమం తప్పకుండ శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు అనంతరం కార్యక్రమానికివచ్చిన అతిథులను శాలువాతో సన్మానించారుకార్యక్రమంలోఎంఈఓ ఉదయ్ రావ్,టిటియు జిల్లా అధ్యక్షులు సొగల సుదర్శన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఉపారపు సత్యరాజ్ స్థానిక ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాకేష్ , కోల్హారి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉష్కల గంగాధర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మి, పంచాయతీ రాజ్ ఏఈ నారాయణ, సోగల వనిత, గ్రామ పెద్దలు టేకుమెట్ల లింగన్న, అంగన్వాడీ టీచర్ పుష్ప తదితరులు ఉన్నారు.



## ఇందిరా మహిళా శక్తి సంబరాలలో రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరి,కలెక్టర్ సిక్త పట్నాయక్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా



మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత, నర్వ మరియు ఉట్కూర్ మండలాల్లోని మహిళా సమాఖ్య సంఘాలకు 1,08,00,000/-(ఒక్కకోటి ఎనిమిది లక్షల రూపాయలు)లతో ప్రభుత్వం అందించిన 3 ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సంబరాల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మొదలుపెట్టింది అన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ ల పేరుతో మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం 2845 మహిళా సంఘాలకు 2023-24 మరియు 2024-25 సంవత్సరంలో వడ్డీలేని 8,28,31,000/- రుణాలను అందించిందని తెలియజేశారు. ఆత్మకూర్ మరియు మక్తల్ మండలాల మహిళా సమాఖ్య సంఘాలకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ కొరకు 6,00,00,000/-(ఆరుకోట్ల రూపాయలు) చెక్కును అందించారు. ప్రమాద భీమా చెక్కులను, మినీ గోధముల చెక్కులను, లోన్ భీమా చెక్కులను మహిళా సమాఖ్య సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మొగులప్ప, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు అరుంధతి, మహిళా సమాఖ్య సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేత

### రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి,కలెక్టర్ సిక్తపట్నాయక్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా



మక్తల్ నియోజకవర్గంలోనీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శనివారం నూతన్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మాగనూర్ మండలంలో 900, కృష్ణ మండలంలో 789 మరియు మక్తల్ మండలంలో 2159 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,మక్తల్ నియోజకవర్గంలో మొత్తం 7,001 కొత్త రేషన్ కార్డులను మంజూరు అయ్యాయని తెలియజేశారు. గత ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం వల్ల ప్రజలతో డీలర్లు, అధికారులు ఎన్నో మాటలు పడ్డారనీ గుర్తు చేశారు. ఆనాడు "వరి వేస్తే ఉరే అన్నారు", కాని ప్రజా ప్రభుత్వం వచ్చాకా మీరంతా సన్న రకం వరి వేసి పండించండి. మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి కొంటాం అని చెప్పి, కొని రైతులను ఆదుకున్నదని అన్నారు. రైతులు పండించిన సన్న రకం వరితో రైస్ మిల్లుల ద్వారా సన్న బియ్యాన్ని రేషన్ డీలర్లకు అందించి, ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్న బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. దేశంలోనే సన్నబియ్యం అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికి, ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,రేషన్ డీలర్లు,కొత్త రేషన్ కార్డుల లబ్దిదారులు మరియు అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## కాల్ పోల్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మోపాల్ మండలంలోని కాల్ పోల్ గ్రామంలో నమోదైన జ్వరాల చికిత్స కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి డిస్టిక్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ తుకారం రాథోడ్,డిస్టిక్ సర్వేలెన్సు ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, డిస్టిక్ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అజ్మల్ డాక్టర్ ప్రత్యూష మరియు సిబ్బంది చేత వైద్య బృందాన్ని కాల్ పోల్ గ్రామానికి పంపించి నూతనంగా నమోదు అవుతున్న జ్వరాలపై ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది . అదేవిధంగా ఆశాల ద్వారా జ్వర సర్వేను గృహ సందర్శన ద్వారా చేసి, ప్రతి ఒక్కరికి జ్వరాలపై అవగాహన కలిగించడం జరిగింది. ఇంకా గ్రామంలో నెలకొన్న నీటి నిల్వలను తొలగించడం, యాంటీ లార్వల్ మెజర్స్ నిర్వహించడం, టెమీపాస్ స్ప్రే చేయడంతో పాటు ఇంకా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. మొత్తం 152 మందికి పరీక్షించి 28 మందికి ఆర్డిటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. వారిలో ఏడుగురికి నిర్ధారణ కోసం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కి శాంపిల్స్ పంపించడం జరిగింది. యాంటీ లార్వల్ ఆపరేషన్ మొత్తం 105 గృహాలలో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని జ్వరాలు తగ్గేవరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బందితోపాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేయాలి

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాదు జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడేన్షియల్ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిన గణితం జూనియర్ లెక్చరర్ 2 పోస్టులు, బోటనీ జూనియర్ లెక్చరర్ 2 పోస్టు (1-జనరల్ 1-మహిళ) లకు మూడు సంవత్సరాల అనుభవం ఉన్న ఎంఎస్సీ బీఈడీ అభ్యర్థులు, తమ దరఖాస్తులను నేరుగా ప్రాంతీయ స్థాయి కోఆర్డినేటర్ కార్యాలయము, మొదటి అంతస్తు, తెలంగాణ మైనారిటీ రెసిడేన్షియల్ గురుకుల కళాశాల-1, నాగారం, నిజామాబాద్ నందు తేది. 23.07.2025 సాయంత్రం 5 లోపు సమర్పించగలరు. 9849419469 / 9290909078 ఈ సెల్ నెంబర్లను సంప్రదించాలని నిజామాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థి ఆత్మహత్య ఘటన పై విచారణ జరపాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ పట్టణం శివారు సాంఘిక గురుకుల పాఠశాల విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి గడ్డం సంతోష్(17) కళాశాల పక్కన నర్సరీలో చెట్టుకు ఉరేసుకున్న ఘటన పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్వి నాయకుల షాహిద్ డిమాండ్ చేశారు.



## రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజయ్యను స్వాగతించిన కలెక్టర్లు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సమీక్షకు శనివారం హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య, పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.



## కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఈ- సమన్స్ శిక్షణ

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయం కమాండ్ కంట్రోల్ హాల్ లో శనివారము పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు " ఈ - సమాన్స్ " శిక్షణా తరగతులు ప్రారంభించారు. "ఈ - సమాన్స్ నిర్వహణపై పోలీస్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కేసులో సంబంధిత వ్యక్తులకు సమయానుగుణంగా ఈ - సమన్స్ జారీ చేయాలి. పారదర్శకత, వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫామ్లను వాడడంలో శిక్షణ తీసుకుని, ప్రతి ఆదేశాన్ని రికార్డు చేయాలని సూచించారు." సంబంధిత అన్ని కోర్టులు జారీచేసిన సమన్లు పోలీస్ స్టేషన్లో డౌన్లోడ్ చేసి, త్వరితగతిన సర్వ్ చేయాలని తెలిపారు. దీనిపై స్టేషన్ హౌస్ అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్యాం కుమార్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని కోర్టు డూటీ ఆఫీసర్లు, ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.




## కళాశాల విద్యార్థి బలవన్మరణం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ లోని పిప్రి రోడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాల ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ (17), కళాశాల వెనుక గల చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన వెలుగు చూసింది. సంతోష్ ఉదయం 6:30 కు గ్రౌండ్ లో వ్యాయామం చేసిన తర్వాత కనిపించక పోయేసరికి అతని గురించి వెతకగా, ఈ ఘటన వెలుగు చూసింది. మృతుని అన్న గడ్డం శీను(25), సోదరుని మరణంలో కాలేజీ ప్రిన్సిపాల్, పీఈటీ నిర్లక్ష్యం ఉందనే అనుమానం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని, కుటుంబీకులకు అప్పగించారు.



# నేడు రేషన్ కార్డుల పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎఎంఆర్ గార్డెన్ లో ఆదివారం ఉదయం 10.30 కు కొత్త రేషన్ కార్డులు (187), కుటుంబ సభ్యుల నమోదు కార్డులు (2400) పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సురేష్ తెలిపారు. లబ్ధిదారులు హాజరుకావాలని సూచించారు.



# మంత్రి వివేక్ ను కలిసిన నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**

హైదరాబాద్ లో తెలంగాణ సెక్రటేరియట్లో కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం ఆర్మూర్ డివిజన్ మాల మహానాడు నాయకులు కలిసి, ఆర్మూర్ పట్టణం యోగేశ్వర్ కాలనీ అంబేడ్కర్ అభ్యుదయ మాల సంఘం నిర్మాణ భవనాన్ని కుల్చేందుకు మున్సిపాల్ అధికారులు, గత శుక్రవారం దళితులపై ప్రవర్తించిన తీరును మంత్రికి వివరించగా, వెంటనే వారు స్పందించి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించమని ఆదేశించినట్లు తెలిపారు. ఆగస్టు రెండవ వారంలో ఆర్మూర్ లో మాలల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించగా, మంత్రి దానికి సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు. ఆర్మూర్ కు వచ్చి మాల సామాజిక వర్గ సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మాలలకు అన్యాయం జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శెట్టిపల్లి నారాయణ, మాల మహానాడు ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మూగ ప్రభాకర్, డివిజన్ ట్రెజరర్ పులి గంగాధర్, డివిజన్ కన్వీనర్ చిటుమల నాగేష్ పాల్గొన్నారు.



# ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ గా ఎం. డి. రహిమతుల్లా నియామకం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**

ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అనుచరుడు ఎం. డి. రహిమతుల్లా ను ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ శాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ జారీచేసిన నియామక పత్రాన్ని రాష్ట్ర పాడి పరిశ్రమలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ శ్రీహరి రహిమతుల్లా కు అందజేశారు. సమయ జ్యోతి దినపత్రికలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రహిమతుల్లాకు వరిస్తుందని మే 26 న, విశ్వాసనీయ సమాచారం మేరకు పత్రికలో ప్రచురించడం జరిగింది.సమయ జ్యోతి దినపత్రికలో ప్రచురించిన రీతిగానే నేడు మంత్రి అనుచరుడు అయిన ఎం. డి. రహిమతుల్లా కు మార్కెట్ చైర్మన్ పదవి ఖరారు అయింది.ఆత్మకూరు మార్కెట్ యార్డు ఏర్పడినప్పటి నుండి మైనారిటీ అల్పసంఖ్యాక వర్గాలకు గత పాలకులు అవకాశం కల్పించలేదు. నేడు మక్తల్ నియోజకవర్గంకు ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా ప్రాతినిత్యం వహిస్తున్న డాక్టర్ వాకిటి శ్రీహరి బి సి ముదిరాజ్ కావడంతో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించడంలో మంత్రి పెద్ద మనసును చాటుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఆత్మకూరు మార్కెట్ కమిటీ మొత్తం పాలకవర్గం 18 మంది. వైస్ చైర్మన్ గా నర్వ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటయ్య, నరేష్, మన్నెమ్మ, సత్యన్న, ఎస్.శ్యాం కుమార్, టి. రవికాంత్,డి. మోహన్, కమలాకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, పి. విష్ణు, డి. గోవర్ధన్, రాజు లకు స్థానం కల్పించారు.



# పాఠశాల విద్యార్థుల బోనాల పండుగ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శ్రీ భాష్యం పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు ఘనంగా బోనాల పండుగ జరిపారు. మహాలక్ష్మి గుడిలో, పోచమ్మ తల్లి గుడిలో బోనాలు సమర్పించారు.



# కులగణనతో బిసిల అభ్యున్నతి.. సామాజిక న్యాయం

## తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన

## ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభి వర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగ పడుతుం దన్నారు. కులగణనపై సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ– ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభు త్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ–.. కొత్త పాలసీలతో పాటు– ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందు పర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసు కోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రా త్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయ పడింది రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ– ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు– డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,



సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందిం చారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ– అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ– సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు– ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు– రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో



ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమ రేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు–ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ– చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు–ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ– డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు– ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# సిపిఐ నేత చందు కేసులో పురోగతి

## –రియల్ గొడవలతోనే హత్య జరిగింది–మీడియాతో సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

సీపీఐ నేత కేతావత్ చందునాయక్ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. రియల్ గొడవలతో తనను వెన్నంటి ఉన్న వ్యక్తి ఈ హత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఈనెల 15న మలక్‌పేట పరిధిలోని శాలివాహననగర్ పార్కులో చందునాయక్‌ను దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురిని ఇవాళ అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 15న మలక్‌పేటలో ఉదయం 7.30 గంటల సమయంలో పార్కు వద్ద చందునాయక్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. కారం చల్లి, కాల్పులు జరిపి నిందితులు పరారయ్యారు. చందునాయక్ సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు. ఈ కేసులో మొత్తం ఆరుగురి ప్రయేయం ఉంది. దొంతి రాజేశ్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించాం. కాల్పులకు ముందురోజు నిందితులు రెక్కీ కూడా నిర్వహించారు. చందునాయక్‌కు రాజేశ్‌తో విభేదాలున్నాయి. ఇద్దరూ భూదాన్ భూముల్లో సీపీఐ తరఫున పేదలతో గుడిసెలు వేయించారు. ఆ తర్వాత వారికి పట్టాలు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. రాజేశ్ కూడా తన తరఫున కొందరితో గుడిసెలు వేయించాలని భావించాడు. గుడిసెలు వేయించేందుకు రాజేశ్ 1300 మంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఈ విషయంలో చందునాయక్, రాజేశ్ మధ్య విభేదాలు తలెత్తాయి. వాళ్లిద్దరూ కలిసి కొన్ని స్థిరాస్తి వివాదాలు కూడా సెటిల్ చేశారు. ఒక బిల్డర్ వద్ద రూ.12 లక్షలు వసూలు చేశారు. సెటిల్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బు ఇవ్వలేదని, పార్టీకి దూరం చేశాడని కూడా రాజేశ్ కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో చందునాయక్ హత్యకు ఏపీకి చెందిన కొందరు నేరగాళ్లతో ప్లాన్ చేశాడు. రాజేశ్, ఐదుగురు ముఠా సభ్యులు కలిసి మలక్‌పేట పార్కు వద్దకు చేరుకున్నారు. తుపాకులతో పాటు– కారం, కత్తులు కూడా కారులో పెట్టుకొని వచ్చారు. తుపాకులు విఫలమైతే కత్తులతో నరికేయాలని ఏర్పాట్లు– చేసుకున్నారు. కాల్పుల తర్వాత ఉప్పల్ భగాయత్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి కోదాడకు వెళ్లారు. రాత్రి కావలి చెక్‌పోస్టు వద్ద కొందరు నిందితులను పట్టు–కున్నాం. మరికొందరు నిందితులను జనగామ చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నాం. నిందితుల నుంచి 2 నాటు– తుపాకులు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నమని డీసీపీ వెల్లడించారు.

# తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

## టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన

## ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో

**యాదగిరిగుట్ట,జూలై19(సమయజ్యోతి):**

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహా స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ.3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉన్నామని తెలిపారు.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

## 2047 వరకు మోడీయే ప్రధానిగా ఉండాలి
## బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ప్రకటన

**న్యూఢిల్లీ,జూలై18(సమయజ్యోతి):**

ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు- వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాల్రలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

## ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
## రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కెటిఆర్

## కెటిఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం
## మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్ధుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ-ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ-ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ-ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ-ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ-ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

# ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

## స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ

**మెదక్,జూలై19(సమయజ్యోతి):**

మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్ శనివారం మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్ధన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు- అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

## పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు
## కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**హనుమకొండ,జూలై18(సమయజ్యోతి):**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించక పోతే డాక్టర్ వద్దకుతీసుకు పోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండ లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతు న్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాక ముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తు న్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగ రాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి




వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహోస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

## పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
## మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట సంఘాలు

**న్యూఢిల్లీ,జూలై19(సమయజ్యోతి):**

అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మ హత్య చేసుకోవడం వల్లే ఎయి రిండియా బోయింగ్ విమానం కూలి పోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూని యన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథ నాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టి పారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జా తీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పం దించాడు అని ప్రాథిమక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్ కుమార్ రమేష్ ప్రాణాలతో బయట పడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకు మిణుకు మంటు న్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి సిఎం పరామర్శ

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.



# అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

## ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

**న్యూఢిల్లీ,జూలై19(సమయజ్యోతి):**

ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు- ధ్రువీకరించారు. ఆమె చెప్పినట్టు-గా దీన్ని ఓ ప్రమాదమని నమ్మిన కరణ్ కుటు-ంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు- కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ఎ÷-లాన్ గురించి చర్చించినట్లు- గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో సుస్మిత, రాహుల్ మధ్య సంబంధం బయటపడటంతో పాటు- కరణ్‌ది సహజమరణం కాదని, హత్య అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్

**హైదరాబాద్,జూలై19(సమయజ్యోతి):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

-ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ-ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్

-రానున్న మూడేళ్లలో ఎపిలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం-అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం

-రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు- ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్

**గుంటూరు,జూలై18(సమయజ్యోతి):**

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవ నీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసి స్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుం దని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ-హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబు నాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చ బోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడు తున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి,



తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభి వృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థ వంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సాను కూలంగా ఉండండి. మీరు ఎంచు కున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళు కువలు నేర్చుకోండి. మీ తల్లి దండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మీరే గుండెకాయ. సిఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మన మంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే




కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించ డానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అని, ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ- వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఏ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌం-టె-ంట్లు- గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు ఈఆలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటు-తున్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం అన్నారు. సిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుందన్నారు. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు-సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు-కీలకపాత్ర వహించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మాట తీరు మార్చుకోవాలి

## అజ్ఞానరహితంగా మాట్లాడితే సహించం

## బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఘాటు హెచ్చరిక

**రాజమండ్రి,జూలై18(సమయజ్యోతి):**

వైకాపా అధినేత జగన్ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని.. లేకపోతే తాము తగిన సమాధానం చెబుతామని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు హెచ్చరించారు. ఏపీలో తాము మళ్లీ అధికారంలోకి వస్తాం.. అధికారుల అంతం చూస్తామంటూ జగన్ అజ్ఞానరహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను జగన్ ఏమీ చేయలేరని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైలుకి వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవా(శనివారం) రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులకు ఆరోగ్యాలు పాడైపోయాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.420కి నెయ్యి కొని తిరుపతిలో లడ్డూ తయారు చేశారని సోము వీర్రాజు ఆరోపించారు. అధికారంలోకి జగన్ మళ్లీ వస్తే నెయ్యి రూ.320కి కొంటారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలోని వైఫల్యాలనే తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు జైలుకి వెళ్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వైసీపీ పరిపాలన లోని లోపాలు ఆ పార్టీ నేతలకి అర్థం కావటం లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేయించారో.. ఒకసారి రికార్డులు వెనక్కి తీయిస్తే వారు చేసిన అరాచకాలు బయటపడుతాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూటమి ప్రభుత్వాన్ని బెదిరిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్మరని.. మళ్లీ మీరు అధికారంలోకి రావడం కళే అని విమర్శించారు సోము వీర్రాజు. 2029లో కూడా మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుందని సోము వీర్రాజు జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గోయ్యి కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో రమ్మీలు ఆడించారని ఆరోపించారు. గతంలో తనను గుడివాడ కూడా వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. తనకు రామతీర్థం నుంచి కపిలం తీర్థం వెళ్లటానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అప్పులు చేయటం జగన్‌కే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రోజూ ఢిల్లిలో ఎందుకు ఉండేవారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్న గౌరవమే తెలంగాణపైనా ఉందని స్పష్టం చేశారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

# మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి

## తనను అరెస్ట్ చేసి ఆనదించాలన్నదే వారి అభిమతం

## ఈ కేసుల న్యాయస్థానంలో నిలువదని వ్యాఖ్య

**విజయవాడ,జూలై19(సమయజ్యోతి):**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో భాగంగా వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి విజయవాడలో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న ఆయన శనివారం నేరుగా సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన ఈ కేసులో ఏ4గా ఉన్నారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. మిథున్‌రెడ్డి రాక నేపథ్యంలో సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించారు. మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆగమేఘాలపై సమర్పించారు. ఇదిలావుంటే లిక్కర్ కేసులో తనను అనవసరంగా ఇరికించారని, ఇది చెల్లదని మిథున్ రెడ్డి అన్నారు. కావాలనే వారు తనను అప్రతిష్ట చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడుతానని అన్నారు. తనను అరెస్ట్ చేసి ఆనందం పొందాలని చూస్తున్నారని కూడా వ్యాఖ్యానించారు.



# రాయలసీమ అసలు ద్రోహి చంద్రబాబే

## మాజీమంత్రి శైలజానాథ్ విమర్శలు

**అమరావతి,జూలై19(సమయజ్యోతి):**

చంద్రబాబే నిజమైన రాయలసీమ ద్రోహి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి శైలజానాథ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హంద్రీనీవా ప్రాజెక్టుపై చంద్రబాబు ఉపన్యాసం హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. 1996, 99 ఎన్నికల సమయంలో హంద్రీనీవా ప్రాజెక్టుకు రెండు సార్లు శంకుస్థాపన చేసిన చరిత్ర చంద్రబాబుదే.. 40 టీఎంసీల హంద్రీనీవా ప్రాజెక్టును ఐదు టీఎంసీలకు కుదించిన ఘనుడు కూడా చంద్రబాబే.. హంద్రీనీవా ప్రాజెక్టు వైఎస్సార్ పుణ్యమే.. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగిన విషయం తెలుసుకోండి అని సూచించారు. హంద్రీనీవాను చంద్రబాబు ఏటీ-ఎంలా వాడుకున్నారు అని శైలజానాథ్ అన్నారు. ఇక, నారా చంద్రబాబు నాయుడి అబద్ధాలు పీక్ స్టేజ్ కి చేరాయని వైసీపీ నేత శైలజానాథ్ తెలిపారు. ఇంకొన్నాళ్ళకి భారతదేశాన్ని, ఐరోపాను నేనే కనిపెట్టానని చంద్రబాబు చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పాలనంతా గ్రాఫిక్స్ మయం అన్నారు.

# ఇంద్రకీలాద్రిపై 25నుంచి శ్రావణ సందడి నెలరోజుల పాటు శ్రావణ ఉత్సవాలు ఆగస్ట్ 8న వరలక్ష్మి వ్రత వేడుకలు

**విజయవాడ,జూలై19(సమయజ్యోతి):**

ఇంద్రకీలాద్రిపై త్వరలో శ్రావణ మాస సందడి మొదలుకానుంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో ఈ నెల 25 నుండి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు- విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఏడాదిలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, పవిత్రోత్సవాలకు సంబంధించిన తేదీలను ఆలయ అధికారులు విడుదల చేశారు. 25 నుంచి మొదలుకుని ఆగస్టు 23 వరకూ 'శ్రావణ' ఉత్సవాలు జరగనున్నాయి. శ్రావణమాసం రెండో వారం ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం వేడుకలు జరుగనున్నాయి. ఈ రోజున దుర్గమ్మ వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి శ్రావణ శుద్ధ చతుర్ధశి శుక్రవారం ఆగస్టు 10వ తేదీ వరకు మూడురోజులపాటు- పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు జరిగే 3 రోజులూ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించే అన్ని ప్రత్యక్ష, పరోక్ష సేవలను నిలిపివేస్తారు. 11వ తేదీ నుంచి యథావిధిగా అన్ని ఆర్జిత సేవలు కొనసాగుతాయి. ఆగస్టు 16వ తేదీన కృష్ణాష్టమిని పురస్కరించుకుని దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఆగస్ట్ 23వ తేదీన ఆలయ ప్రాంగణంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయని ఆలయ వైదిక కమిటీ-వెల్లడించింది. ఈ వ్రతాలకు సంబంధించిన దరఖాస్తులను ఆలయ ప్రాంగణంలో రెండు, మూడు రోజుల పాటు- భక్తులకు అందజేస్తారు.

# టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి

**తిరుపతి,జూలై19(సమయజ్యోతి):**

నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ- కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?




మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్?పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్?లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది.బంగ్లాదేశ్?లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్?తో భారత్ వన్డే, టీ20 సిరీస్?లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్?పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్?కి పాకిస్థాన్? క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నక్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నక్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం."ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నక్వీ సమావేశం కోసం భారత్?పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నక్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్?కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్?లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్?లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్?లో జరిగింది.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్?లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి.ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్?లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్?లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 'జాతీయ క్రీడా పాలన బిల్లు

### పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు

సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్? క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు.'ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్?లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చురుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది' అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్?లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది.
ఎన్?ఎస్?ఎఫ్?లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్?ఎస్?ఎఫ్?లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హొదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్?పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ? ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్? వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

# మరో రికార్డుపై రూట్ గురి!



ఇంగ్లాండ్ వెటరన్ బ్యాటర్ జో రూట్ మరో అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఈనెల 23 నుంచి జరిగే నాలుగో టెస్టులోనే ఈ మైలురాయిని అందుకోవాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రూట్ ఐదో స్తానంలో ఉన్నాడు. తను ఇప్పటివరకు 156 టెస్టుల్లో 285 ఇన్నింగ్స్ ఆడి 13,259 పరుగులు చేశాడు. మరో 120 పరుగులు చేస్తే, ఈ జాబితాలో ఏకంగా తను రెండో స్థానానికి ఎగబాకుతాడు. ఈక్రమంలో మాంచెస్టర్ టెస్టులోనే తను ఈ ఘనత సాధించాలని కోరుకుంటున్నాడు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ సిరీస్ లో ఇప్పటి వరకు 258 పరుగులు చేసిన రూట్.. ఎనిమిదో స్తానంలో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ద సెంచరీ ఉన్నాయి. నాలుగో టెస్టు వేదికైన మాంచెస్టర్ లో రూట్ కి తిరుగులేని రికార్డు ఉంది. ఈ వేదికపై అత్యధిక టెస్టు పరుగులు చేసిన బ్యాటర్ గా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు 11 టెస్టులాడిన రూట్.. 19 ఇన్నింగ్స్ ల్లో 978 పరుగులు చేశాడు. సగటు 65.20 కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, ఏడు ఫిఫ్టీలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 254 కావడం విశేషం. ఇక అత్యధిక పరుగులు చేసిన జాబితాలో భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. తను 200 టెస్టులలో 329 ఇన్నింగ్స్ ఆడి 15, 921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 53.78 కాగా, అత్యధిక స్కోరు 248 నాటౌట్.ఇక లీడింగ్ రన్ స్కోరర్స్ లో రూట్ కంటే ముందు.. నాలుగో స్థానంలో భారత మాజీ కోచ్, దిగ్గజం రాహుల్ ద్రవిడ్ ఉన్నాడు. తను 164 టెస్టుల్లో 13, 288 పరుగులు చేశాడు. అతని తర్వాత మూడో స్థానంలో జాక్వస్ కలిస్ (166 టెస్టుల్లో 13,289 పరుగులు),రెండో స్థానంలో ఆస్ట్రేలియన్ గ్రేట్ రికీ పాంటింగ్ (168 టెస్టుల్లో 13,378 పరుగులు) ఉన్నాడు. తొలుత 31 పరుగులు చేస్తే కలిస్ ను రూట్ దాటేస్తాడు. ఆ తర్వాత మరో 90 పరుగులు చేస్తే పాంటింగ్ ను కూడా రూట్ దాటేయగలడు. అప్పుడు లీడింగ్ రన్ స్కోరర్ లిస్టులో రూట్ రెండో స్తానానికి ఎగబాకుతాడు. అన్నీ అనుకున్నట్లు జరిగి, మాంచెస్టర్ టెస్టులోనే ఈ ఘనత సాధించాలని రూట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రూట్ టెస్టు కెరీర్ విషయానికొస్తే ఇప్పటివరకు 156 టెస్టులాడిన ఈ ఇంగ్లీష్ బ్యాటర్.. 285 ఇన్నింగ్స్ లో 13,259 పరుగులు సాధించాడు. ఇందులో 37 సెంచరీలు, 66 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 50.80 కాగా, అత్యధిక స్కోరు 262 కావడం విశేషం.

## వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం..



టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది.యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు.

## విల్ జాక్స్ మెరుపు శతకం




వైటాలిటీ టీ20 బ్లాస్ట్ 2025 లో సర్రే వర్సెస్ ససెక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్రే బ్యాటర్ విల్ జాక్స్ మెరుపు శతకంతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి తన ఆల్ రౌండర్ ప్రతిభను ప్రదర్శించాడు. అతని అద్భుతమైన ప్రదర్శనతో సర్రే జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సౌత్ గ్రూప్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, సర్రే టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన విల్ జాక్స్ ఆరంభం నుంచే ససెక్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 59 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు సాధించి, తన టీ20 కెరీర్‌లో ఐదో శతకాన్ని నమోదు చేసుకున్నాడు. అతనితో పాటు జాసన్ రాయ్ 35 పరుగులు, ర్యాన్ పటేల్ 30 పరుగులు చేయడంతో సరే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ససెక్స్‌కు ఓపెనర్లు డేనియల్ హ్యూస్ (75 పరుగులు), టామ్ క్లార్క్ (41 పరుగులు) శుభారంభం అందించారు. అయితే, మిడిల్ ఓవర్లలో సరే బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ససెక్స్ రన్ రేట్ తగ్గింది. కీలక సమయంలో విల్ జాక్స్ బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి ససెక్స్‌ను దెబ్బతీశాడు. సామ్ కరణ్ కూడా 4 వికెట్లతో అదరగొట్టాడు. చివరి వరకు పోరాడినప్పటికీ, ససెక్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయం సర్రే జట్టుకు చాలా ముఖ్యమైనది. ఈ మ్యాచ్‌తో సర్రే ఇప్పుడు 2025లో 504 పరుగులతో 50.40 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా, అతని చివరి ఐదు మ్యాచ్‌లలో స్కోర్లు 100, 52, 57, 31, 57 గా నమోదు కావడం అతని అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనం. విల్ జాక్స్ ఈ సీజన్‌లో ప్రదర్శిస్తున్న ఈ ఆల్ రౌండర్ ప్రదర్శన, రాబోయే ఐపీఎల్ 2026 వేలంలో అతనికి మంచి ధర పలకడానికి దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్రే జట్టు ఈ విజయం ద్వారా సౌత్ గ్రూప్‌లో 11 విజయాలు, కేవలం 3 ఓటములతో అగ్రస్థానానికి చేరుకొని నాకౌట్ దశకు చేరుకుంది. విల్ జాక్స్ ప్రదర్శన అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

## యువ స్పిన్నర్ ఫర్హాన్ అహ్మద్ అద్భుతమైన హ్యాట్రిక్




టీ20 బ్లాస్ట్ 2025 లో పాకిస్థాన్ మూలాలున్న 17 ఏళ్ల యువ స్పిన్నర్ ఫర్హాన్ అహ్మద్ అదరగొట్టాడు. లంకాషైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన హ్యాట్రిక్ తీసి తన జట్టు నాటింగ్‌హామ్‌షైర్‌కు విజయాన్ని అందించాడు. అతని బౌలింగ్‌ను బ్యాట్స్‌మెన్ అర్థం చేసుకోలేకపోయారు. టీ20 క్రికెట్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున హ్యాట్రిక్ తీసిన మొదటి ఆటగాడిగా ఫర్హాన్ నిలిచాడు. లంకాషైర్‌పై ఈ మ్యాచ్‌లో అతను మొత్తం ఐదు వికెట్లు తీసి, తన జట్టుకు 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. ఇంగ్లాండ్ స్టార్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ కు ఫర్హాన్ తమ్ముడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లంకాషైర్ 20 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫర్హాన్ అహ్మద్ స్పిన్ బంతులు లంకాషైర్ బ్యాట్స్‌మెన్‌లను బాగా ఇబ్బంది పెట్టాయి. లంకాషైర్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఫర్హాన్ వరుసగా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. 127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన నాటింగ్‌హామ్‌షైర్ 16 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి గెలిచింది. ఆరంభంలో నాటింగ్‌హామ్‌షైర్ 14 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినప్పటికీ, టామ్ మూర్స్ 75 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. ఫర్హాన్ అహ్మద్ 17 ఏళ్ల యువ స్పిన్నర్. అతను ఇంగ్లాండ్ జట్టు తరఫున ఆడే రెహాన్ అహ్మద్ కి తమ్ముడు. ఫర్హాన్ 2024 అండర్-19 ప్రపంచ కప్‌లో కూడా ఆడాడు. గతేడాది నాటింగ్‌హామ్‌షైర్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అతి చిన్న వయసు ఆటగాడిగా, ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన అతి చిన్న వయసు బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.

## యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్‌తో రుతురాజ్ గైక్వాడ్ ఒప్పందం రద్దు



భారత క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్‌తో తన ఒప్పందం నుంచి వైదొలిగాడు. ఈ వార్తను యార్క్‌షైర్ క్రికెట్ క్లబ్ శుక్రవారం (జులై 18న) అధికారికంగా ప్రకటించింది.ఇండియా 'ఏ' జట్టు మాజీ కెప్టెన్ రుతురాజ్, జులై 22న సర్రే జట్టుతో జరగనున్న తన మొదటి కౌంటీ మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడని చాలా మంది ఆశించారు. అయితే రుతురాజ్ గైక్వాడ్ ఇంగ్లాండ్‌కు రాలేదని యార్క్‌షైర్ కౌంటీ ధ్రువీకరించింది. వ్యక్తిగత కారణాల వల్ల రుతురాజ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రుతురాజ్ గైక్వాడ్ ఆకస్మికంగా వైదొలగడానికి గల సరైన కారణం ఇప్పటివరకు వెల్లడి కాలేదు.రుతురాజ్ గైక్వాడ్ వైదొలగడంపై యార్క్‌షైర్ జట్టు ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్‌గ్రా తన నిరాశను వ్యక్తం చేశాడు. ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్‌గ్రా మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తు రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో ప్రస్తుతం రావడం లేదు. ఈ సీజన్‌లో రుతురాజ్ మా జట్టులో ఉండడకపోవడం నిరాశ కలిగిస్తుంది. అతను వైదొలగడానికి గల కారణాన్ని నేను చెప్పలేను. కానీ అంతా సవ్యంగా జరుగుతుందని ఆశిస్తున్నాము. రుతురాజ్ బదులుగా ప్రత్యామ్నాయ ఆటగాడిని బరిలోకి దింపగలమా అనేది పరిశీలిస్తున్నాం. కానీ మ్యాచ్‌కు ఇంకా రెండు లేదా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంచుకోవడం కష్టం." అని వెల్లడించాడు.రుతురాజ్ గైక్వాడ్ యార్క్‌షైర్ జట్టు తరఫున ఐదు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో, లిస్ట్ 'ఏ' మ్యాచ్‌లలో ఆడటానికి ఒప్పందం చేసుకున్నాడు. అంతకుముందు ఐపీఎల్ 2025 టోర్నమెంట్ ప్రారంభంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహించిన రుతురాజ్.. మోచేతి గాయం కారణంగా టోర్నమెంట్ మధ్యలో వైదొలిగాడు. ఏప్రిల్ 8 తర్వాత అతను ఏ అధికారిక మ్యాచ్‌లోనూ ఆడలేదని గమనార్హం.ఇటీవల భారత 'ఏ' జట్టుతో ఇంగ్లాండ్‌కు పయనమైన రుతురాజ్ గైక్వాడ్ అక్కడ ప్రాక్టీస్ మ్యాచ్‌లలో పాల్గొన్నాడు. అయినప్పటికీ, అనధికారిక టెస్ట్ సిరీస్‌లలో అతను బరిలోకి దిగలేదు. అతని కౌంటీ మ్యాచ్‌లో పాల్గొనడం అతని క్రికెట్ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా మారుతుందని ఆశించగా, ఈ ఆకస్మిక వైదొలగడం అతని అభిమానులలో తీవ్ర నిరాశను కలిగించింది.




## ట్రైలర్ చూస్తే..ట్రోల్స్ చేసేవాళ్లు ఔట్

## విశ్వంభరపై దర్శకుడు వశిష్ట

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, త్రిష హీరోయిన్‌గా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 2023 దసరా సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌కు మిక్స్‌డ్ స్పందన రాగా, కొన్ని ట్రోల్స్‌కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి, అదే గ్లింప్స్‌ను టార్గెట్ చేసిన ట్రోల్స్‌కి గట్టి సమాధానం ఇవ్వబోతున్నాడట దర్శకుడు వశిష్ఠ.తాజా ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ..గతంలో ట్రోల్స్ ఎలా వచ్చాయోతెలుసు. కానీ ఈసారి ట్రైలర్ చూస్తే ట్రోల్స్ చేసిన వాళ్లే మెచ్చుకుంటారు. సినిమా ఫీల్, గ్రాండియర్, కాన్సెప్ట్ అన్నీ కలిపి చూపించబోతున్నాం అని చెప్పారు. అయితే మొదటి నుంచికూడా విశ్వంభర.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహాలో ఉంటుందని వార్తలు వచ్చాయి. దీంతో వశిష్ఠ ఈ వార్త పై కూడా స్పందించారు.. 'మనకు మొత్తం 14 లోకాలు ఉంటాయి. కింద 7 ఉండగా.. పైన 7 ఉంటాయి. స్వర్గం, పాతాళం, యమలోకం.. ఇలా వీటన్నింటికీ మెయిన్ లోకం సత్యలోకం.. అదే బ్రహ్మ లోకం. ఇప్ప టివరకు చాలామంది డైరెక్టర్స్ తమకు నచ్చిన పద్ధతిలో నచ్చిన లోకాన్ని చూపించారు. కానీనేను ఇప్పుడు సత్యలోకానికి చూపించబోతున్నాను.విశ్వం మొత్తాన్ని భరించేదే విశ్వంభర.అక్కడ ఉన్న హీరోయిన్ కోసం హీరో 14 లోకాలు దాటి వెళ్తాడు. ఆస త్యలోకం నుంచి హీరోయిన్‌ను హీరో ఎలా కిందకు తీసుకొచ్చాడు అనేది కథ' అని చెప్పుకొచ్చాడు. ప్రజంట్ ఈ వార్త కూడా వైరల్ అవుతుంది.

## అన్నదమ్ముల అనుబంధం

### అన్నంటే మా అన్నే..ఆనంద్ దేవరకొండ



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు- విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టు-వులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.



## నటుడు ఫిష్ వెంకటేశ్ కన్నుమూత

టాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్(53) కన్నుమూశారు. కొద్ది రోజుల క్రితమే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయన కోలుకోలేక తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిష్ వెంకట్ చికిత్సకు ఆర్థికసాయం అందించారు. తెలుగులో పలు చిత్రాల్లో ఫిష్ వెంకట్ నటించారు. తెలుగు సినిమాల్లో విలన్ అంటే కొందరు గుర్తొస్తారు.. అలాంటి వారిలో ఫిష్ వెంకట్ ఒకరు. మెయిన్ విలన్ పక్కన ఉండే పాత్రలో బోలెడన్ని మూవీస్ చేశారు.




## మెగా 157 షూట్ పార్ట్ లీక్ ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక

మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు- ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి – నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్‌డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగిటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి, మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.


## షారూఖ్ ఖాన్‌కు గాయం..అమెరికా పయనం



బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్'షూ టింగ్‌లో ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు.అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు- ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాలగాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తు తంజరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు- కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్‌ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లోనటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తివివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## 21న శిల్పకళావేదికలో అతిరథమహారథుల మధ్య

### హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ వేడుకలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు పార్ట్ 1జూలై24న థియేటర్లలో విడుదలకు సిద్ధం అయ్యింది. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో జ్యోతి క్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం ఈ సినిమా విడుదలకు ఎట్టకేలకు సమయం దగ్గరపడింది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని జూలై 24న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలోవిడుదల చేయబోతున్నారు చిత్ర బృందం.ఇక సినిమాపై ఉన్న హైప్ నేపథ్యంలో.. నిర్మాత ఏఎం రత్నం ఒక పెద్ద సర్ప్రైజ్ ప్రకటించారు.జూలై 23 రాత్రి 9:30 గంటలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అనుమతులు, అలాగే టికెట్ ధరల పెంపు కోసం కూడా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సినిమా విడుదలకు ముందు జూలై 21న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరగనుందని తెలిపారు. అంతేకాకుండా ఈ వేడుకకు ఎస్ఎస్ రాజమౌళి, త్రివిక్రమ్ శ్రీనివాస్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అలాగే మరికొందరు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అభిమానులు, పరిశ్రమలో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచనుందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్‌తో పాటు- నిధి అగర్వాల్, బాబీ డోయల్, సత్యరాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రానికి సంగీతాన్ని ఎమ్.ఎమ్. కీరవాణి అందించారు. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ మళ్లీ తెరపై దర్శనమివ్వబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ప్రీమియర్ షోలు, స్టార్ ఈవెంట్లు- లాంటి కార్యక్రమాలు అన్ని కలసి హరిహర వీరమల్లు సినిమా కోసం ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తున్నాయి.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685